www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 6 సెప్టెంబరు 2025 5 ఏలూరు



ఉనికిలి కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

నిరాహార దీక్ష చేపట్టిన సర్పంచి ఇమిడి మరియమ్మ

మండవల్లి : పంచాయతీ అభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడుతూ, అవమానానికి గురిచేస్తున్న కార్యదర్శి సజ్జ రాధికపై చర్యలు తీసుకోవాలని ఉనికిలి గ్రామ సర్పంచి ఇమిడి మరియమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఉనికిలి అభివృద్ధికి అడ్డుగా ఉన్న కార్యదర్శిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే సర్పంచి, కార్యదర్శి సమన్వయంతో పనిచేయాల్సిన బాధ్యత ఉందన్నారు. అయితే 2021 లో నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి ఉనికిలి గ్రామానికి దళిత మహిళ సర్పంచిగా ఎన్నిక కావడం జరిగిందన్నారు. తనకి సహకరించకపోగా తిరిగి అవినీతి ఆరోపణలు చేస్తూ వచ్చిందదన్నారు. ఇప్పటికైనా న్యాయం చేయాలని, లేకుంటే నిరాహార దీక్షను విరమించేది లేదని ఆమె స్పష్టం చేశారు. ఆమె భర్త ఇమిడి మరియన్న ఉన్నారు.


ఏజెన్సీ భూసేకరణలో

మాయాజాలం..!

- నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా అధికారుల తీరు
- గ్రామసభలు నిర్వహించకుండా భూసేకరణ ప్రక్రియ
- సర్పంచి, పీసా కమిటీ సభ్యులతో బలవంతంగా సంతకాలు
- రెవెన్యూ అధికారులు, దళారులు కుమ్మక్కయ్యారని విమర్శలు
- ఆర్‌డిఒ, తహశీల్దార్ల తీరుపై గిరిజనుల్లో తీవ్ర చర్చ
- జెసి చెబుతున్న మాటలకు.. క్షేత్రస్థాయి పరిస్థితికి పొంతన కరువు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

పోలవరం భూసేకరణ పేరుతో ఏజెన్సీ మండలాల్లో అధికారులు అత్యంత దారుణంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గిరిజన చట్టాలకు తూట్లు పొడుస్తూ నిరంకుశంగా ముందుకు సాగుతున్నారని గిరిజనులు ఘొల్లుమంటున్నారు. గ్రామసభలు నిర్వహించకుండానే భూసేకరణ కానిచ్చేయడం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. గ్రామసభల్లో ప్రజల అభిప్రాయం తెలుసుకోకుండానే సర్పంచి, పీసా కమిటీ సభ్యులతో బలవంతంగా సంతకాలు చేయించి భూసేకరణ పూర్తి చేయడంపై గిరిజనుల నుంచి తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. నోటిఫికేషన్‌లో లేని భూములను సైతం సేకరిస్తున్న పరిస్థితి ఉంది. దళారులతో కుమ్మక్కై రెవెన్యూ అధికారులు సాగిస్తున్న నిరంకుశ వైఖరిపై గిరిజనులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. రెడ్డిగణపవరంలో ఇదే అంశంపై నిలదీయగా గ్రామసభ నిర్వహించకుండానే సర్పంచి, పంచాయతీ కార్యదర్శి సంతకాలతో తీర్మానం పూర్తయిందంటున్నారు. ముందురోజు జనం లేరని సభ వాయిదా వేస్తున్నట్లు తెలిపి, ఆ తర్వాత తీర్మానం చేసినట్లు చెప్పడం ఏమిటో అర్థం కాని పరిస్థితి నెలకొంది. జిల్లా జాయింట్ కలెక్టర్ చెబుతున్న మాటలకు.. క్షేత్రస్థాయిలో అధికారులు చేస్తున్న పనులకు ఏమాత్రం సంబంధం లేకుండాపోతుంది. దీంతో ఏజెన్సీలో పోలవరం నిర్వాసితుల కోసం జరుగుతున్న భూసేకరణ తీవ్ర గందరగోళానికి దారితీస్తున్న పరిస్థితి ఉంది. పోలవరం నిర్వాసిత ప్రాంతాలైన చింతూరు, విఆర్‌పురం, కూనవరం మండలాల్లోని 36 గ్రామాల ప్రజలను తరలించేందుకు బుట్టాయగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో ఏడు వేల ఎకరాల భూములను సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో 6,700 ఎకరాలు భూమికి భూమి కింద, మరో 400 ఎకరాలు కాలనీలకు అవసరమని తేల్చారు. ఏజెన్సీలో భూసేకరణ చేయాలంటే ముందుగా గ్రామసభలు నిర్వహించాలి. ప్రజల అభిప్రాయం తెలుసుకున్న తర్వాత నోటిఫికేషన్ విడుదల చేసి అభ్యంతరాలు స్వీకరించాలి. అభ్యంతరాలు వస్తే వాటిని పరిశీలించి చర్యలు తీసుకుని, తర్వాత భూసేకరణ పూర్తి చేయాలి. బుట్టాయిగూడెం, జీలుగుమిల్లిలో జరుగుతున్న భూసేకరణలో రెవెన్యూ అధికారులు నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కేసి ముందుకు సాగుతున్నారు. బుట్టాయగూడెం మండలం రెడ్డిగణపవరంలో గ్రామసభ నిర్వహించకుండానే 250 ఎకరాల భూసేకరణకు నోటిఫికేషన్ ఇచ్చేశారు. నోటిఫికేషన్‌లోని 18 సర్వే నెంబర్లకు సంబంధించిన 50 ఎకరాలపై స్థానిక గిరిజనులు అభ్యంతరాలు లేవనెత్తారు. ఇందులో ఎల్‌టిఆర్, గతంలో గిరిజనులకు పట్టాలిచ్చిన భూములు, ఎస్‌డిసి, హైకోర్టులో గిరిజనులకు అనుకూలంగా తీర్పులు వచ్చిన భూములు ఉన్నాయి. అలాంటి భూములను సైతం నోటిఫికేషన్‌లో పెట్టారు. ఏజెన్సీలో గ్రామసభ నిర్వహించాలంటే ఎస్‌డిసి (స్పెషల్ డిప్యూటీ కలెక్టర్), ఆర్‌డిఒ స్థాయి అధికారులు ఉండాలి. రెడ్డిగణపవరంలో విఆర్‌ఒతో గ్రామసభ నిర్వహించే ప్రయత్నం చేశారు. గిరిజనులు అభ్యంతరం చెప్పడంతో గ్రామసభ వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. తర్వాత సర్పంచి, పంచాయతీ కార్యదర్శిపై ఒత్తిడి తెచ్చి సంతకాలు చేయించి తీర్మానం చేసినట్లు ప్రకటించడం గమనార్హం. నోటిఫికేషన్‌లోని వంద సర్వే నెంబర్లకు సంబంధించి 300 ఎకరాలను చేర్చినట్లు గిరిజనులు చెబుతున్నారు. నిబంధనల ప్రకారం ఏజెన్సీలో గ్రామసభ జరపకుండా చేసిన తీర్మానం చెల్లదు. జైనవారిగూడెం, అంతర్వేదిగూడెం, కోటనాగవరం వంటి అనేక గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. సర్పంచి, పీసా కమిటీ సభ్యులతో సంతకాలు చేయించి అదే తీర్మానం అని చెబుతూ ముందుకు సాగుతున్న పరిస్థితి ఉంది.



రెడ్డిగణపవరంలో గ్రామసభ జరపకుండానే పంచాయతీ సర్పంచి, కార్యదర్శితో సంతకాలు చేయించిన తీర్మానం

అవినీతి ఆరోపణల వెల్లువ

ఏజెన్సీలో జరుగుతున్న భూసేకరణలో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నలుగురైదుగురు దళారులు, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై భూసేకరణలో కీలకంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. గిరిజనేతరులకు లబ్ధి చేకూర్చే విధంగా ముందుకు సాగుతున్నట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఎకరాకు ఇంత చొప్పున తీసుకునే విధంగా ఒప్పందాలు కుదిరినట్లు చర్చ సాగుతోంది. తమకు సహకరించిన వారికి ఖాళీ చెక్కులను ముందుగానే ఇస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. సర్పంచులు, పీసా కమిటీ సభ్యులపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చి సంతకాలు చేయిస్తున్నట్లు చెబుతున్నారు. భూసేకరణలో రూ.వందల కోట్లు అవినీతి సాగుతున్నట్లు ఏజెన్సీలో గుప్పుమంటోంది. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తగు చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

గ్రామసభలు జరపకుండా భూసేకరణ చేయడం దారుణం

తెల్లం రామకృష్ణ, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్‌డిఒ స్థాయి అధికారులు రాకుండా విఆర్‌ఒ, పంచాయతీ కార్యదర్శులతో భూసేకరణ చేయిస్తున్న పరిస్థితి ఉంది. గ్రామసభలు నిర్వహించకుండా భూసేకరణ చేపట్టడం దారుణం. బినామీలు కొంతమంది సర్పంచి, పీసా కమిటీ సభ్యులపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. గ్రామసభలు నిర్వహించి నిబంధనల ప్రకారం భూసేకరణ చేయకపోతే ఆందోళనకు దిగి అడ్డుకుంటాం.

జిల్లా అధికారుల ప్రకటనలకు.. జరుగుతున్న తీరుకు సంబంధం లేదు;

ఎ.రవి, సిపిఎం జిల్లా కార్యదర్శి

పోలవరం నిర్వాసితులకు భూసేకరణలో జిల్లా ఉన్నతాధికారులు చెబుతున్న మాటలకు.. స్థానికంగా జరుగుతున్న తీరుకు ఏమాత్రం సంబంధం లేకుండా ఉంది. గతంలో సేకరించిన మిగులు భూముల వివరాలను అధికారులు ఇప్పటికీ బయట పెట్టడం లేదు. ఇప్పుడు మళ్లీ ఎనిమిది వేల ఎకరాలు సేకరించాలని చూస్తున్నారు. గిరిజనుల సాగులో ఉన్న భూములను నోటిఫికేషన్‌లో పెట్టడం అత్యంత దారుణం. ఏజెన్సీ చట్టాల ప్రకారం జిల్లా ఉన్నతాధికారులు సమస్యను పరిష్కరించి గిరిజనుల హక్కులు కాపాడాలి.

జెసి మాటలకు.. క్షేత్రస్థాయి పనులకు పొంతన కరువు..


ఏజెన్సీ మండలాల్లో పర్యటించిన జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి అక్కడి ప్రజలకు భూసేకరణ పారదర్శకంగా జరుగుతుందని హామీ ఇచ్చారు. నిబంధనల ప్రకారం గ్రామసభలు జరిపిస్తామని, ప్రజల అభిప్రాయాలు సేకరిస్తామని, గిరిజనుల సాగులో ఉన్న భూములనుగాని, కోర్టు వివాదాల్లో ఉన్న భూములనుగాని సేకరించబోమని, గిరిజనేతరుల భూములను సేకరిస్తామని జెసి తెలిపారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా సాగుతోంది. గ్రామసభలు నిర్వహించకుండానే భూసేకరణ సాగుతోంది. గిరిజనుల గోడు ఏమాత్రం పట్టించుకోకుండా స్థానిక రెవెన్యూ అధికారులు భూసేకరణలో ముందుకు సాగుతుండటంపై గిరిజనులు లబోదిబోమంటున్నారు. దీనిపై జాయింట్ కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పది

జిల్లాస్థాయి గురుపూజోత్సవంలో ఎంఎల్‌ఎ బడేటి చంటి

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పదని ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి చంటి అన్నారు. స్థానిక జెడ్‌పి కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి ఎంఎల్‌ఎతోపాటు జిల్లా ఎస్‌పి ప్రతాప్ శివకిషోర్, జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా 28 మంది ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, ఎస్‌జిటిలను సత్కరించారు. అంబేద్కర్ గురుకులం, ఏలూరు సెయింట్ థెరిస్సా బాలికోన్నత పాఠశాల, ఏలూరు ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణ మున్సిపల్ హైస్కూల్, పెదపాడు మండలం వట్లూరులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కొవ్వలి జిల్లా పరిషత్ హైస్కూల్‌కు అవార్డులను అందించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ చంటి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి సమాజానికి ఉత్తమ పౌరులను అందించే అనిర్వచనీయమైన పాత్రను ఉపాధ్యాయులు పోషిస్తున్నారన్నారు. జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 5వ తేదీ అంటేనే ఒక పండుగని ఆ రోజు మనలో విజ్ఞానజ్యోతులు వెలిగించిన ఉపాధ్యాయులు గుర్తుకొస్తారని అన్నారు. ఎందరో ఉపాధ్యాయులు వివిధ వినూత్న పద్ధతుల్లో బోధన చేస్తూ విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. కార్యక్రమంలో ఏలూరు ఎఎంసి ఛైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు ఎస్‌ఎంఆర్.పెదబాబు, డిఇఒ వెంకటలక్ష్మి, జెడ్‌పి సిఇఒ శ్రీహరి, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటప్పయ్య, ఎంఇఒలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయినిని సత్కరిస్తున్న ఎంఎల్‌ఎ, జెసి, డిఇఒ, ప్రముఖులు



మాట్లాడుతున్న వి.ఉమామహేశ్వరరావు

పి-4 పేరిట ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ విధానాలు

సిఐటియు నగర మహాసభలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ముఖ్యమంత్రి చంద్రబాబు పి-4 విధానంతో అన్ని రంగాల్లో పూర్తిస్థాయి ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ విధానాలు అవలంబిస్తున్నారని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు అన్నారు. సిఐటియు 16వ నగర మహాసభ శుక్రవారం స్థానిక సంఘ కార్యాలయంలో జరిగింది. తొలుత సిఐటియు పతాకాన్ని నగర కమిటీ అధ్యక్షులు వివివిఎన్.ప్రసాద్ ఆవిష్కరించారు. మహాసభకు ఎం.ఇస్సాక్, రజిని అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ముఖ్యఅతిథి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పి-4 విధానాలు ప్రవేశపెట్టడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతల నుండి వైదొలుగుతుందని విమర్శించారు. ధనవంతుల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి పేదల బతుకులు మారుస్తామని ముఖ్యమంత్రి చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికే విద్యారంగం ప్రయివేటీకరణ కారణంగా లక్షలాది రూపాయలు ఫీజులు చెల్లించలేక ప్రజలు ఇబ్బంది పడుతుంటే నూతన మెడికల్ కాలేజీల్లో పి-4 భాగస్వామ్యం అని చెప్పి సామాన్యులకు వైద్య విద్యను, వైద్యాన్ని పూర్తిస్థాయిలో దూరం చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. పరిశ్రమల్లో, వివిధ సంస్థల్లో పని చేస్తున్న కార్మిక, ఉద్యోగ వర్గానికి భరోసా లేని విధానాల కారణంగా దోపిడీ పెరిగిందన్నారు. రానున్న కాలంలో ఐక్య ఉద్యమాల ద్వారా నిరంకుశ విధానాలను ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. మహాసభలో కార్యదర్శి నివేదికను నగర ప్రధాన కార్యదర్శి వైఎస్.కనకారావు ప్రవేశపెట్టగా ప్రతినిధులు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.లింగరాజు, డిఎన్‌విడి.ప్రసాద్, ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర నాయకులు సిహెచ్.సుందరయ్య, నాయకులు పంపన రవికుమార్, గొట్టాపు రవికిషోర్, జె.గోపీ, ఎర్ర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

తగ్గుతున్న గోదావరి వరద

ప్రజాశక్తి - కుక్కునూరు రూరల్

20 రోజులుగా పెరుగుతూ.. తగ్గుతూ.. పెరుగుతూ.. దోబూచులాడిన గోదావరి ఎట్టకేలకు తగ్గుముఖం పట్టింది. గురువారం భద్రాచలంలో 43 అడుగులు ఉన్న గోదావరి వరద శుక్రవారం 41 అడుగులకు చేరుకుని క్రమంగా తగ్గింది. గోదావరి వరద తగ్గటంతో ముత్యాలంపాడు-వింజరం మధ్య పాలవాగు కాజ్‌వే ముంపు నుండి బయటపడటంతో రాకపోకలు యధావిధిగా సాగుతున్నాయి. ఇప్పటికే గత 20 రోజుల నుండి కుక్కునూరు-దాచారం మధ్య గుండేటి వాగు కాజ్‌వే ముంపులోనే ఉండటంతో వాగు అవతల ఉన్న 12 గ్రామాలకు రాకపోకలు నిలిచే ఉన్నాయి. గోదావరి వరద నిదానంగా తగ్గుతుండటంతో గుండేటి వాగుకాజ్‌వేపై నుండి రాకపోకలు ప్రారంభం కావాలంటే మరో వారం రోజులు పట్టే అవకాశం ఉంది.

వేలేరుపాడు రూరల్: మండలంలో గోదావరి ఎట్టకేలకు తగ్గుముఖం పట్టింది. అయితే రహదారులు మాత్రం ఇంకా ముంపు నుంచి బయటపడకపోవడంతో పడవలపైనే రాకపోకలు సాగించాల్సి వస్తోంది. ఎద్దు వాగు కాజ్‌వే మునిగి ఉండటంతో కోయిదా, కట్కూరు, ఎడవల్లి, టేకూరు తదితర 18 గ్రామాలకు రాకపోకలు పునరుద్ధరణ కాలేదు. శుక్రవారం వేలేరుపాడులో వారపు సంత కావడంతో పోలీస్ అధికారులు ప్రజలను పడవపై దాటించి పంపించారు. వరి, మినుము పంటలు ముంపులోనే ఉన్నాయి.

పోలవరం నుండి 9,09,840 క్యూసెక్కుల జలాలు విడుదల

పోలవరం: గోదావరి నీటిమట్టం శుక్రవారం సాయంత్రానికి తగ్గుముఖం పట్టింది. పోలవరం ప్రాజెక్టులోకి అదనంగా వస్తున్న 9,09,840 క్యూసెక్కుల జలాలను అధికారులు దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు స్పిల్‌వే ఎగువన 32.280 మీటర్లు, స్పిల్‌వే దిగువన 23.600 మీటర్లు, ఎగువ కాపర్ డ్యామ్ ఎగువన 32.900 మీటర్లు, దిగువ కాపర్ డ్యామ్ దిగువన 23.210 మీటర్లు, ఎగువ, దిగువ కాపర్ డ్యాముల మధ్య 16.040 మీటర్లు నీటిమట్టం నమోదైనట్లు జలవనరుల శాఖాధికారులు తెలిపారు.

పోరాట యోధుడు ఆర్‌ఎస్

ప్రథమ వర్ధంతి సభల్లో నేతలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

సిపిఎం సీనియర్ నేత, మాజీ ఎంఎల్‌ఎ రుద్రరాజు సత్యనారాయణరాజు (ఆర్‌ఎస్) పోరాట యోధుడు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం అన్నారు. ఆర్‌ఎస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా జిల్లాలో పలుచోట్ల సిపిఎం నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం స్థానిక ఉద్దరాజు రామం భవనంలో ఆర్‌ఎస్ ప్రథమ వర్ధంతి సభ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డిఎన్‌విడి.ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. తొలుత ఆర్‌ఎస్ చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం, జిల్లా కార్యదర్శి ఎ.రవి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బలరాం, రవి మాట్లాడుతూ చించినాడలో జన్మించిన ఆర్‌ఎస్ బాల్యం నుండే దేశభక్తిని అలవర్చుకున్నారని, విద్యార్థి దశలోనే విద్యార్థి ఉద్యమాల్లో పాల్గొన్నారని అన్నారు. అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య ప్రభావం ఆర్‌ఎస్‌పై ఉందన్నారు. 1951లో చించినాడలో ఐదుగురు కామ్రేడ్స్‌ను నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా కాల్చి చంపిన ఘటన ఆర్‌ఎస్‌ను తీవ్రంగా కలిచివేసిందని తెలిపారు. నాటి నుంచి ఆర్‌ఎస్‌తోపాటు ఆయన సహచరుడు కేతా సూర్యారావు కష్టజీవుల ఉద్యమానికి, వారి పోరాటాలకు అండగా నిలిచారన్నారు. ఆర్‌ఎస్ తన ఉద్యమ జీవితంలో దాడులకు, పోలీస్ కాల్పులకు, యావజ్జీవ శిక్షలకు బెదరకుండా తుది శ్వాస విడిచే వరకు సిపిఎం ఆశయాలను, ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లిన గొప్ప పోరాట యోధుడని కొనియాడారు. నరసాపురం ఎంఎల్‌ఎగా గెలిచి ప్రజలకు సేవలందించారని గుర్తు చేశారు. చించినాడ పంచాయతీని సుదీర్ఘకాలం సిపిఎం ఆధ్వర్యంలో ముందుకు తీసుకెళ్లారన్నారు. తోటి కార్యకర్తలు, నాయకులతో ఆయన వ్యవహరించే తీరు ముఖ్యంగా పేదలు, దళితులు, గిరిజనుల పట్ల ఆయన చూపే ప్రేమ, ప్రజల తరపున అధికారులతో, ప్రభుత్వాలతో ఆయన పోరాడే పటిమను గుర్తు చేసుకున్నారు. పార్టీ జిల్లా ఉద్యమంలో ఆయన ఒక ప్రత్యేకమైన వ్యక్తిగా నిలిచిపోయారని కొనియాడారు. నేటితరం నాయకులు, కార్యకర్తలు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని పని చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుడిపాటి నరసింహారావు, పంపన రవి, శ్యామలారాణి, అరుణ కుమారి, రవికిషోర్, కనకారావు, గోపి, ఇస్సాక్, ఆదిశేషు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఏలూరు అర్బన్ : నివాళులర్పిస్తున్న బలరాం, రవి, డిఎన్‌విడి.ప్రసాద్



నూజివీడు టౌన్ : నివాళి అర్పిస్తున్న నేతలు

నూజివీడు టౌన్ : నరసాపురం శాసన సభ్యునిగా, శాసనసభా పక్ష నేతగా, సిపిఎం ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా ఆర్.సత్యనారాయణ రాజు సేవలు ఎనలేనివని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రాజు అన్నారు. నూజివీడు పట్టణంలోని సుందరయ్య భవన్‌లో శుక్రవారం ఆర్‌ఎస్ తొలి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌ఎస్ఆర్‌గా అందరికీ సుపరిచితులని, పశ్చిమగోదావరి జిల్లాలో అనేక పోరాటాలలో పాల్గొన్నారని, వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని రాజు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎన్‌ఆర్.హనుమాన్లు, ఐద్వా నాయకులు పద్మాంజలి, సిపిఎం నాయకులు అబ్బదాసరి వసంతరావు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : ఆర్‌ఎస్ భూస్వామ్య కటుంబంలో పుట్టినప్పటికీ స్వాతంత్రోద్యమంలో పాల్గొని, కమ్యూనిస్ట్ పార్టీలో చేరి చించినాడ గ్రామంలో పేదలు, దళితులను ఐక్యంచేసి అనేక పోరాటాలు చేశారని సిపిఎం పట్టణ కన్వీనర్ పి.సూర్యారావు అన్నారు. సిపిఎం నిర్మాత రుద్రరాజు సత్యనారాయణ రాజు(ఆర్‌ఎస్) ప్రథమ వర్ధంతి స్థానిక సిపిఎం కార్యాలయంలో చల్లారి మాణిక్యాలరావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కన్వీనర్ పి.సూర్యారావు మాట్లాడుతూ సర్పంచిగా, ఎంఎల్‌ఎగా, ప్రతిపక్ష నాయకునిగా, పేద ప్రజల తరుపున పనిచేయటమేకాకుండా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన భూపోరాటంలో గిరిజనులకు అండగా నిలిచి, వారి అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తని కొనియాడారు. కార్యక్రమంలో పట్టణ సభ్యులు ఎస్‌కె.మాభూ సుభాని, యు.సత్యనారాయణ, వి.గోపి, డి.ఆశీర్వాదం, ఆరేటి రామచంద్రరావు పాల్గొన్నారు.



జంగారెడ్డిగూడెంలో..



పోలవరంలో..

కొయ్యలగూడెం : సిపిఎం ఆధ్వర్యాన ప్రజాసంఘాల కార్యాలయంలో ఆర్‌ఎస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆర్‌ఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శుక్లబోయిన రాంబాబు మాట్లాడుతూ ప్రజాప్రతినిధిగా ఎంతో ఆదర్శవంతంగా పనిచేశారన్నారు. గ్రామ పంచాయతీ అధ్యక్షుడిగా సర్పంచి మొదలు నరసాపురం ఎంఎల్‌ఎగా 1967 నుంచి 1972 వరకు కొంత కాలం పాటు సిపిఎం శాసనసభ నాయకుడిగా ఆయన కృషి ఎంతో చెప్పుకో తగ్గదని, సమస్యలను సూటిగా ప్రస్తావించటం, చర్చించడంలో నాటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి దృష్టిని సైతం ఆకర్షించారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్.శివకుమార్, మర్రి త్రిమూర్తులు, చెరుకూరి మరిడియా, జి.గోపి, జి.వెంకన్న, బి.సత్యనారాయణ పాల్గొన్నారు.

నిడమర్రు : భువనపల్లి గ్రామంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధులు, జిల్లా ఉద్యమ కార్మిక నేత రుద్రరాజు సత్యనారాయణ రాజు(ఆర్‌ఎస్) చిత్రపటానికి సిపిఎం, సిఐటియు ఆధ్వర్యాన ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గవర సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా నాయకులు కోన శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు కానూరు రాజు, సంకు నాగ శ్రీను, లింగబరి లక్ష్మణరావు, గున్నము రాము, గిద్ద యేసు పాల్గొన్నారు.

పోలవరం : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత లో ఒకరైన రుద్రరాజు సత్యనారాయణ రాజు(ఆర్‌ఎస్) సేవలు మరపురానివని సిపిఎం మండల కార్యదర్శి కారం భాస్కర్ కొనియాడారు. ఆర్‌ఎస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని చేగొండపల్లి, ఇటికలకోట, బోడిగూడెం గ్రామాల్లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి వర్ధంతి సభలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తామా బాలరాజు, బొరగం భూ చంద్రరావు, టి.శాంతి కుమారి, ఎం.వీరయమ్మ, లక్ష్మి, రాజు, విజయలక్ష్మి పాల్గొన్నారు.



కలిదిండిలో..

కలిదిండి : స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో ఆర్‌ఎస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సిపిఎం కలిదిండి, ముదినేపల్లి ప్రాంతీయ కార్యదర్శి ఎస్.మహంకాళిరావు మాట్లాడారు. సిహెచ్.శ్రీకాంత్, అన్నవరం, పడవల ఏసు, ప్రసాద్, భాషా, సత్యన్నారాయణ పాల్గొన్నారు.

పత్రికా రంగంలో ప్రజాశక్తి ప్రత్యేకం

45వ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక ఆవిష్కరణలో వక్తలు

ప్రజాశక్తి - ముదినేపల్లి

ప్రజా సమస్యలను ప్రతిబింబిస్తూ అక్షర యజ్ఞం చేస్తున్న ప్రజాశక్తికి పత్రికా రంగంలో ఒక ప్రత్యేక స్థానం ఉందని ముదినేపల్లి స్వామ్ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ కూనపరెడ్డి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ముదినేపల్లిలో ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను డాక్టర్ మనోజ్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోజ్ మాట్లాడుతూ పత్రికా రంగంలో ప్రజాశక్తికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. విభిన్న కథనాలతో ప్రజాహితం కోసం ప్రజల పక్షాన నిలుస్తూ వార్తలను రాయటం హర్షణీయమన్నారు. ముదినేపల్లి మండలం నుంచి ఎనిమిది పేజీలతో ప్రత్యేక సంచికను వివిధ రంగులతో తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి సర్క్యులేషన్ జిల్లా ఇన్‌ఛార్జి యార్లగడ్డ సీతారాం, యాడ్స్ డివిజన్ ఇన్‌ఛార్జి ఎం.సాంబమూర్తి, ప్రధానోపాధ్యాయుడు డివి.నరసయ్య, ముదినేపల్లి విలేకరి ఎస్.సెల్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

కార్పొరేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం

మండల మహాసభలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

రైతుల వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీల వ్యవసాయంగా మార్చే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రైతాంగం సంఘటితంగా పోరాడాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఎం.నాగులపల్లిలోని కూరగాయల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ షెడ్ లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల మహాసభకు ఆ సంఘం మండల అధ్యక్షులు బోయపాటి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. మహాసభ ప్రారంభ సూచికగా రైతు సంఘం జెండాను నందమూరి త్రినాథ్ ఎగరవేశారు. రైతు ఉద్యమ నేత అమరజీవి రుద్రరాజు సత్యనారాయణ రాజు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రైతాంగ సమస్యలు చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసగించిందని విమర్శించారు. ప్రభుత్వ విధానాల ఫలితంగానే రైతుల వ్యవసాయం నష్టాల్లో ఉందని, ఫలితంగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీల వ్యవసాయంగా మార్చడం దుర్మార్గమని విమర్శించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు మాట్లాడుతూ తాడిపూడి ఎత్తిపోతల పథకం పనులు వెంటనే పూర్తి చేసి మెట్ట ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మానుకొండ వీర్రాజు, డివైఎఫ్ఐ మండల నాయకులు పోలుకొండ నాగరాజు మాట్లాడారు. అనంతరం రైతు సంఘం మండల నూతన కమిటీ ఎన్నికున్నారు. రైతు సంఘం మండల అధ్యక్షులుగా బోయపాటి సత్యనారాయణ, కార్యదర్శిగా గుర్రం రాంబాబు, ఉపాధ్యక్షులుగా నందమూరి త్రినాథ్, జె.మంగమ్మ, సహాయ కార్యదర్శిగా తూంపాటి మురళీకృష్ణ, గుర్రం పాపారావు మరో 5 గురు కమిటీ సభ్యులుగా నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో తమ్మిన రవి, యాగంటి శ్రీనివాస్, భూక్య సోనీ, బి.నాగమణి పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న నాయకులు

కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ప్రస్తుతం అందుబాటులో 2,867 మెట్రిక్ టన్నుల యూరియా

జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ఏలూరు : జిల్లాలో యూరియా పంపిణీ, రైతుల సందేహాల నివృత్తి కోసం ఏలూరు వ్యవసాయ శాఖ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. రైతులు యూరియా పంపిణీకి సంబంధించిన సమాచారంతో పాటు వ్యవసాయ సంబంధిత తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి 85004 21967, 89850 21117 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చునని చెప్పారు. జిల్లాలో ప్రస్తుతం 1647 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. జిల్లాలో ఎరువులకు, రైతులకు సరఫరాకు ఎటువంటి సమస్య లేదని తెలిపారు.

అర్హులందరికీ స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ

మంత్రి కొలుసు పార్థసారథి

ముసునూరు : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరాయంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ముసునూరు మండలంలోని చిల్లబోయినపల్లి గ్రామంలో బాబూ జగ్జీవన్ రామ్, శ్రీకృష్ణుడు, ఎన్‌టి.రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంజలి ఘటించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి స్మార్ట్ రైస్ కార్డ్ పంపిణీ చేశారు. టిడిపి మండల అధ్యక్షులు గద్దె రఘుబాబు, కండేపు రామగిరిరావు, కండేపు బుజ్జియ్య, మేదరమెట్ల సురేంద్ర పాల్గొన్నారు.

యువకులకు బనియన్లు అందజేత

ప్రజాశక్తి - ముసునూరు

యువకులకు ఎంతో కొంత ఆర్థిక సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోరుముచ్చు గోపాల్ యాదవ్ ఉచితంగా బనియన్లు అందజేశారు. మండలంలోని దేవరగుంట, ముసునూరు గ్రామాల్లో వినాయక చవితి విగ్రహాల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న యువకులకు వైసిపి మండల నాయకులు గంగాధర్, కట్టుబోయిన రాంబాబు ఆధ్వర్యంలో సుమారు 170 మందికి పైగా యువకులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



బనియన్లు అందుకున్న చిన్నారులు

యూరియా కొరత లేదు

డిసిఎంఎస్ ఛైర్మన్ చాగంటి మురళీకృష్ణ

ఏలూరు సిటీ : రాష్ట్రంలో ఎక్కడా యూరియా కొరత లేదని, వైసిపి ప్రభుత్వం రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారంటూ అనడం హాస్యాస్పదంగా ఉందని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా డిసిఎంఎస్ ఛైర్మన్ చాగంటి మురళీకృష్ణ అన్నారు. ఏలూరులోని డిసిఎంఎస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 396 టన్నుల యూరియా స్టాక్ ఉందని తెలిపారు. అంతేకాకుండా యూరియాతో పాటు కాంప్లెక్స్, పొటాష్‌లు రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎప్పుడైనా రైతులకు ఇబ్బంది లేదని ట్రాన్స్‌పోర్ట్ వల్ల లేట్ అవ్వచ్చు కానీ యూరియా కొరత ఏమీ లేదని అన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఉన్న 21 బ్రాంచీలలో యూరియా ఉందని, అయితే రానున్న నెల రోజుల్లో 40 బ్రాంచిలు ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలో యూరియా ఎంత కావాలంటే అంత ఉందని, ఏలూరు జిల్లాలో మాత్రం 12:30 టన్నులు ఇప్పుడున్న అది జెడి ఆధ్వర్యాన ఎజ సమక్షంలో అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

నూజివీడు టౌన్ : నూజివీడు డివిజన్ పరిధిలోని నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి, లింగపాలెం, చింతలపూడి, మండలాల్లో ఖరీఫ్ 2025 సీజన్‌లో యూరియా, ఇతర రసాయనిక ఎరువుల కొరతలేదని, రైతులకు అవసరమైన స్టాక్ అందుబాటులో ఉందని సహాయ వ్యవసాయ సంచాలకులు జి.విద్యాసాగర్ శుక్రవారం ఒక ప్రకటన చేశారు. యూరియా స్టాకు మండల కేంద్రాల్లో, గ్రామాల్లోని సొసైటీల్లో అందుబాటులో ఉందన్నారు. ఎరువుల సరఫరాలో లోపాలు ఉంటే రైతులు ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదు దారుని వివరాలు గోప్యంగా ఉంచబడుతుందని జి.విద్యాసాగర్ తెలిపారు.

యూరియా సంక్షోభానికి కృత్రిమ కొరతే కారణం

మాజీ ఎంఎల్ఎ తెల్లం బాలరాజు

కొయ్యలగూడెం : యూరియా సంక్షోభానికి కృత్రిమ కొరతే కారణమని మాజీ ఎంఎల్ఎ బాలరాజు పేర్కొన్నారు. శుక్రవారం కొయ్యలగూడెంలో వైసిపి యూత్ నేత నూకల రాము ఆధ్వర్యాన నిర్వహించిన పార్టీ శ్రేణుల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు తొమ్మిదవ తేదీ ఆర్‌డిఒ కార్యాలయం ముట్టడి, ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలంటూ పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వంలోని నాయకులే యూరియాను కావాలని బ్లాక్ మార్కెట్‌కు తరలించి కొట్టారు రూపాయలు స్వాంకి కారణం అయ్యారన్నారు. కొందరి అవినీతి ప్రజాప్రతినిధులు, నాయకుల చేతిలో కీలుబొమ్మగా మారిన కూటమి ప్రభుత్వం రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతోందన్నారు. చంద్రబాబు నాయుడు అంటేనే కరువు కాటకాలకు దత్తపుత్రుడని బాలరాజు ఎద్దేవా చేశారు. వైసిపి మండల కన్వీనర్ తుమ్మలపల్లి గంగరాజు, ఎంపిపి గంజిమాల రామారావు, మండల కోకన్వీనర్ బిరుదులగడ్డ ప్రేమ్‌కుమార్, మారిశెట్టి శ్రీను, దూలపల్లి కాంతారావు, పాముల నాగమణి స్వామి పాల్గొన్నారు.

మండవల్లి: యూరియా కొరత లేదని చెబుతూ రైతులకు యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఎంపిపి పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో శుక్రవారం మాట్లాడారు. వరిపెరకు యూరియా ఎంతో బలం చేకూరుస్తుందన్నారు. అటువంటి యూరియాను రైతులకు సరిపడా అందించకుండా రాష్ట్ర ప్రభుత్వం అందించలేకపోతున్నట్లు మాట్లాడటం సరికాదన్నారు. ఈనెల 9న జిల్లా ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టడం జరుగుతుందని అన్నారు. వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు, ఛైర్మన్ వీర్రాజు, గ్రామ ఎన్‌సి సెల్ కార్యదర్శి గుమ్మడి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు బేతపూడి ఏసోబురాజు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

టి.నరసాపురం : మండలంలోని కృష్ణాపురం గ్రామంలో బంజారా లంబాడి సుగాలి సంక్షేమ సంఘం 24వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని లంబాడి దాస్‌తో యువకులు, గ్రామ పెద్దలు, మహిళలు ఘనంగా నిర్వహించారు. మహిళలు లంబాడి సాంప్రదాయంలో బిందెల తలపై పెట్టుకుని నృత్యం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆడపా నాగరాజు, ఆచంట సూర్యనారాయణ, పిన్నమనేని రాధాకృష్ణ, ఆచంట బాబి, రామకృష్ణ, రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

లాడ్జిలో ప్రేమ జంట ఆత్మహత్య

కుక్కునూరు : భద్రాచలం పట్టణంలోని కరకట్ట సమీపంలో ఉన్న ఒక లాడ్జిలో శుక్రవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో నేరాలు - ఘోరాలు దారుణ ఘటన చోటుచేసుకుంది. ప్రేమ జంటగా గుర్తించబడిన ఒ యువకుడు(34), యువతి(16) విషం సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డారు. యువకుడు అక్కడికక్కడే మృతిచెందగా, యువతిని వైద్య సహాయం కోసం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించినప్పటికీ చికిత్స పొందుతూ శ్రీశం ఆమె కూడా మృతి చెందినట్లు సమాచారం. మృతులైన యువకుడ నడిపించి దిని కుక్కునూరు మండల పరిధిలోని పెదరాయిగూడెంకు చెందినవాడు. అతనికి ఇప్పటికే వివాహమై ముగ్గురు సంతానం ఉన్నట్లు తెలుస్తోంది. యువతి అశ్వారావుపేట మండలానికి చెందినదిగా గుర్తించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

అత్త మామలపై కేసు నమోదు

టి.నరసాపురం : అల్లుడిని కొట్టి గాయపరచిన సంఘటనలో అతని అత్త మామలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం.జయబాబు శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బంధంచర్ల గ్రామానికి చెందిన శిలాద్రి రవికుమార్ అదే గ్రామానికి చెందిన అత్త మామలు రాచప్రోలు నక్షత్రం, ప్రసాద్‌తో గత కొంతకాలంగా గొడవ పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 3వ తేదీన రవికుమార్ తన భార్యను తీసుకు రావడానికి అత్త వారింటికి వెళ్లాడు. ఆ క్రమంలో అత్తమామలు తమ కుమార్తెను పంపడానికి వీల్లేదని అల్లుడితో గొడవ పడ్డారు. ఈ నేపథ్యంలో మామ ప్రసాద్ జబుక రాయితో అతని మాతి మీద కొట్టగా గాయం అయింది. అత్త కర్రతో పసుపు కొట్టింది. గాయపడిన రవి కుమార్‌ను తండ్రి ఎడ్ల రాముడు 108 అంబులెన్స్‌లో తీసుకెళ్లి చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారంతో శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - ఏలూరు

విద్యార్థులు తమ గురువులను స్మరించుకోవడం, ఆశీర్వాదాలు తీసుకోవడం ముఖ్యమని ఎన్ఆర్ఐ కళాశాల సిఇఒ వి.తులసీరామ్ అన్నారు. గురుపూజోత్సవ వేడుకలు ఎన్ఆర్ఐ కళాశాల ఆధ్వర్యాన వట్లూరులోని శ్రీకన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసీరామ్ మాట్లాడుతూ గురువు అంటే కేవలం పాఠాలు చెప్పేవారు మాత్రమే కాదని, జీవన విలువలు, లక్ష్య సాధన దిశగా స్ఫూర్తిగా నిలిచేవారని తెలిపారు. అనంతరం గురువులందరినీ సత్కరించి గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వైవి.కృష్ణారావు, ప్రిన్సిపల్ వి.కనకరత్నం, ఇ.మురళీకృష్ణ, జె.ప్రభాకరరావు, ఎస్.సత్యనారాయణ, పివి.సురేష్, సిహెచ్.శివకుమార్, సిహెచ్ఎన్‌వి.సత్యనారాయణ, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు జె.మల్లికార్జునరావు, వి.రాట్నాలు, ఎస్.రామాంజనేయులు, జె.నాగరాజు పాల్గొన్నారు.


జీలుగుమిల్లి : ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ ముందు తరాలకు మార్గదర్శకులు కావాలని పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు అన్నారు. స్థానిక ఎంఇఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొని మండలంలోని తాటి యాకులగూడెంలో ఒకరు, కామయ్యపాలెంలో ఇద్దరు, జిల్లెళ్లగూడెం లో ఒకరు చొప్పున ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురు ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఎంఇఒలు కె.శ్రీనివాస్, ఎస్.బుచ్చయ్య, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అల్లాడి రాజు, మండల అధ్యక్షులు పోసమ్మ, కార్యవర్గ సభ్యులు చెన్నారావు, వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

ముసునూరు : 138వ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా మోడల్ ప్రైమరీ స్కూల్ మద్దాయికుంటలో హెచ్ఎం తొమ్మండ్రు యువరాజు ఆధ్వర్యాన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తొమ్మండ్రు యువరాజు మాట్లాడుతూ తరగతి గదిలో ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్ది దేశానికి గొప్ప మానవ వనరుగా తయారు చేసేది ఒక ఉపాధ్యాయుడు మాత్రమేనన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎ.అనురాధ, బి.జ్యోతి, జయప్రద పాల్గొన్నారు.

ఎందరో విద్యార్థులను ఆదర్శప్రాయంగా తీర్చిదిద్ది ఉన్నత చదువులు చదివాలని ఆకాంక్షించే వ్యక్తి ఉపాధ్యాయుడని సర్పంచి పులిబల్ల లక్ష్మీ సత్యనారాయణ అన్నారు. మండలంలోని అక్కిరెడ్డిగూడెం గ్రామంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయులు సాయి బాబా మాస్టర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, మానరాజు సురేష్, బర్మా సీతారామయ్య పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పెనుమర్తి సురేష్ బాబు, సెక్రెటరీ సంధ్యప్రవల్లిక ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ సీనియర్ సభ్యులు ఉపాధ్యాయులుగా ఎంతో సేవలు అందిస్తున్న కొమ్ముకూరి నాగేశ్వరరావు, సతీమణి పివిఆర్ రాజ్యలక్ష్మిని చార్టర్ సభ్యులు చామర్తి శ్రీరాములు, పాలపర్తి శ్రీనివాస్, జివి.ప్రసాద్, సెక్రెటరీ సంధ్యప్రవల్లిక శాలువా, పూలమాలలతో సత్కరించారు. అనంతరం చదరంగం క్రీడలో తనదైన శైలిలో శిక్షణ అందిస్తూ, తమ ప్రాంత విద్యార్థులకు ఎన్నో రాష్ట్ర, దేశ స్థాయి బహుమతులు రావడంలో కీలక శిక్షణ అందిస్తున్న అయినపర్తి చంద్రశేఖర్, సరళమాదేవి లను రోటరీ సభ్యులు మాణిక్యాలరావు, కుబేర చిట్స్ సుబ్బారావు, శెట్టి జ్యుయలరీస్ మల్లేశ్వరరావు, సెక్రెటరీ సంధ్యప్రవల్లిక శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాలపర్తి శ్రీనివాస్, ప్రెసిడెంట్ పెనుమర్తి సురేష్ బాబు మాట్లాడుతూ తమకు విద్య నేర్పిన ప్రతి ఒక్క ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. రోటరీ క్లబ్ సభ్యులు, పెద్దలు పాల్గొన్నారు.


ఆగిరిపల్లి : మండల పరిధిలోని ఈదులగూడెం మోడల్ ప్రైమరీ స్కూల్‌లో ఎస్‌జిటిగా పనిచేస్తున్న అంకం వెంకటేశ్వరరావు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డుకు ఎన్నికైయ్యారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి చేతుల మీదుగా ఆయన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారులు హెబేల్, ఆనంద్‌కుమార్, ఎస్‌టియు నాయకులు వేణుగోపాలరావు, సురేష్‌కుమార్, నరశింహారావు, ప్రసాద్ వెంకటేశ్వరరావును అభినందించారు.



జీలుగుమిల్లి : ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఎంఎల్ఎ




ఆగిరిపల్లి : అవార్డు అందుకొంటున్న వెంకటేశ్వరరావు



చింతలపూడిలో అవార్డు అందజేస్తున్న ఎంఎల్ఎ



నూజివీడు టౌన్..



జంగారెడ్డిగూడెంలో..



కొయ్యలగూడెంలో..



ముదినేపల్లిలో..

విద్యార్థులను భావి భారత పౌరులుగా మలిచేది ఉపాధ్యాయులేనని నూజివీడు డిఎస్‌పి కెవివిఎన్‌వి.ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని తోటపల్లి హీల్ స్కూల్‌లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హీల్ స్కూల్ ఉపాధ్యాయులకు, సిబ్బందికి ఆయన బహుమతులను అందజేశారు. హీల్ సిఇఒ కె.అజయ్‌కుమార్, ప్రిన్సిపల్ వై.లతా చౌదరి, వైస్ ప్రిన్సిపల్ ఎం.హరీష్, ఆగిరిపల్లి ఎస్ఐ కె.శుభశేఖర్, హీల్ సిబ్బంది పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : మానవత మండల శాఖ ఆధ్వర్యాన ప్రభుత్వ, ప్రయివేటు ఉపాధ్యాయులు 16 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి సత్కరించి బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు రామకృష్ణ, కార్యదర్శి చంటి, కోశాధికారి రాము, గౌరవ అధ్యక్షులు నక్క బాబి, నిడదవోలు రామారావు పాల్గొన్నారు.

చింతలపూడి : సమాజంలో గురువుల పాత్ర ఉన్నతమైనదని చింతలపూడి నియోజకవర్గ ఎంఎల్ఎ సొంగా రోషన్ కుమార్ వ్యాఖ్యానించారు. చింతలపూడి ఎంపిడిఒ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భారత దేశ రెండవ రాష్ట్రపతి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహోన్నత తత్వవేత్త, మహా మనిషి భారత దేశ తొలి ఉపరాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా సేవలందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవం నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు. ఆయన తన జీవితకాలమంతా విజ్ఞాన వ్యాప్తికి కృషిచేశారని, వందకు పైగా పురస్కారాలు పొందారని కొనియాడారు.

నూజివీడు టౌన్ : మండల పరిధిలోని వేంపాడు ఎంపిపి పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న డి.గంగమ్మను జెసి ధాత్రి రెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారంతో కలెక్టర్ కార్యాలయంలో సత్కరించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న గంగమ్మను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

పట్టణంలోని త్రివిధ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో ఉపాధ్యాయుల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు కాత్యాయని, జయశ్రీ, రాజ్యలక్ష్మి, రేణుకలను సీనియర్ హిందీ ఉపాధ్యాయులైన రామకృష్ణ చేతుల మీదుగా సన్మానించారు. ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.

పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న బత్తుల అనురాధను జెసి ధాత్రిరెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారంతో శుక్రవారం ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సత్కరించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న అనురాధని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

ముదినేపల్లి : ముదినేపల్లిలోని అన్నవరం రోడ్‌లో ఉన్న విఆర్ అండ్ ఎస్ఆర్ కళాశాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ముదినేపల్లి ఎస్ఐ విఎస్.వీరభద్రరావు హాజరై మాట్లాడారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎస్ఐ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ జొన్నలగడ్డ వెంకటరమణ, కళ్యాణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండవల్లి: విద్యార్థులకు అంకితభావంతో విద్య నేర్పే ఉపాధ్యాయులకు అవార్డులు అలంకారం అవుతాయని మండవల్లి మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు రుజువు చేశారు. ఉన్నతమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్న చావలిపాడు మండల ప్రాథమిక పాఠశాలకు చెందిన కుసుమ కుమారి, లింగాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన మేడ శ్రీను, పుట్ల చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తమ్మిరెడ్డి వెంకట అప్పారావుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ప్రభుత్వం ఎంపిక చేసింది. ఏలూరు జిల్లా జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జెసి, డిఇఒ సుబ్బలక్ష్మి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

ప్రమాదకర మలుపు వద్ద హెచ్చరిక బోర్డు

ప్రజాశక్తి వార్తకి స్పందన

ఉంగుటూరు : చేబ్రోలు-తల్లాపురం రోడ్డు మలుపులో తూర వద్ద ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయని శుక్రవారం ప్రజాశక్తి వెబ్‌లో ప్రచురితమైన వార్తకి అధికారులు స్పందించారు. దీనిపై చేబ్రోలు ఎస్ఐ మామిడాల సూర్య భగవాన్ స్పందించి ప్రమాద స్థలం వద్ద ముందస్తు జాగ్రత్తగా వేగ నిరోధకాన్ని ఏర్పాటు చేశారు. వాహన దారులు, రైతులు పోలీస్ వారికి అభినందనలు తెలిపారు.



హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన ఎస్ఐ సూర్య భగవాన్


డిప్యూటీ ఎంపిడిఒకు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి - ఉంగుటూరు

మండల డిప్యూటీ ఎంపిడిఒగా పనిచేస్తున్న వి.చంద్రశేఖరంకి ఎంపిడిఒగా ఉద్యోగోన్నతి లభించింది. రాష్ట్ర వ్యాప్తంగా 156 మంది డిప్యూటీ ఎంపిడిఒలకు ఎంపిడిఒలుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ కమిషనర్ గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన 2007 నుండి 2015 వరకు బాదంపూడి పంచాయతీ కార్యదర్శిగా, 2015 నుండి 2018 వరకు అడవికొలను కార్యదర్శి, అనంతరం ప్రమోషన్‌పై ఉంగుటూరు మండల విస్తరణాధికారిగా పనిచేస్తూ డిప్యూటీ ఎంపిడిఒగా వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు ఎంపిడిఒగా నియమితులయ్యారు.



అభినందిస్తున్న ఎంపిపి



పారిశుధ్య కార్మికులను అభినందిస్తున్న డాక్టర్ మనోజ్

అమరావతికి బాసటగా పారిశుద్ధ్య కార్మికులు

ముదినేపల్లి : అమరావతి అభివృద్ధికి తమవంతుగా ముందుకు వచ్చి సాయం అందించాలని అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి ఇచ్చిన పిలుపు మేరకు ముదినేపల్లి సచివాలయ శానిటేషన్ వర్కర్లు స్పందించారు. ముదినేపల్లి సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో సచివాలయంలో పనిచేస్తున్న 21 మంది శానిటేషన్ సిబ్బంది వారి జీతాల్లో రూ.116లు చొప్పున రాజధాని అభివృద్ధికి విరాళంగా అందించారు. వారి ఫోన్లలోనుంచి క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి విరాళం సొమ్మును సిఆర్‌డిఎ అకౌంటుకు జమచేశారు. వారిని డాక్టర్ అంబుల మనోజ్ శానిటేషన్ వర్కర్ల కాలు కడిగి, శాలువా కప్పి, పూలదండ వేసి సత్కరించారు. పారిశుధ్య కార్మికులు సైతం ముందుకు వచ్చి స్వచ్ఛందంగా సాయం అందించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ కూనపరెడ్డి సత్యనారాయణ, ఉపసర్పంచి ఈడే సుధాకర్, అంకెం దేవరాజు, జిలానీ, షరీఫ్ పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్‌కు ప్రశంసా పత్రం, మెమెంటో అందజేత

ఏలూరు అర్బన్: 40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా విజయవాడలోని ఎల్‌వి ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌లో గురువారం సాయంత్రం ఏర్పాటుచేసిన నేత్రదానం అవగాహన కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖకు ప్రశంసా పత్రాన్ని, మెమెంటోను అందజేశారు. రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు అలపాటి నాగేశ్వరరావు ఈ ప్రశంసా పత్రాన్ని, మెమెంటోను అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ ఇన్‌ఛార్జి ఛైర్మన్ జె.సత్యనారాయణ రాజు శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ మానవత సంస్థతో కలిసి నేత్రదానంపై జిల్లాలో విస్తృత ప్రచారం చేసి, అనేకమంది దాతల నుంచి కార్నియాను సేకరించి ఎల్‌వి ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌కు అందజేసినందుకుగాను రెడ్ క్రాస్‌కి ఈ అవార్డు దక్కిందని అన్నారు. రానున్న రోజుల్లో నేత్రదానంపై పాఠశాలల్లోని, కళాశాలల్లో, సాధారణ ప్రజల్లో మరిన్ని అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.

మడివి రాజు అకాల మృతి దిగ్భ్రాంతికరం

ప్రజాశక్తి - బుట్టాయిగూడెం

సిపిఎం జైనవారిగూడెం గ్రామ నాయకులు మడివి రాజు అకాల మరణానికి సిపిఎం మండల కమిటీ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. శుక్రవారం జైనవారిగూడెం గ్రామంలో జరిగిన అంతిమయాత్రలో సిపిఎం మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ, మండల నాయకులు పోలోజు నాగేశ్వరావు, తామ ముత్యాలమ్మ, తాటి రాంబాబు, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు పి.మంగరాజు మడివి రాజన్న కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మడివి రాజు ప్రజానాట్యం మండలిలో చురుకైన పాత్ర నిర్వహించారని, ఎక్కడ కార్యక్రమం ఉన్న డబ్బుని చేతి పట్టుకొని ఎన్ని రోజులైనా వుండి కార్యక్రమం విజయవంతం చేసేవారన్నారు. అటువంటి నాయకులు చనిపోవడం చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జైనవారిగూడెం 1/70 చట్టం భూ పోరాటంలోనూ చురుకైన పాత్ర పోషించి అనేకమందికి భూములు ఇప్పించారని, పోలీసు నిర్బంధాల్ని, గిరిజనేతరుల, భూస్వాముల రాయభారలకు లొంగకుండా చివరి వరకు ఎర్రజెండాని నమ్ముకుని ఉన్నారన్నారు.



రాజు (ఫైల్)

సిపిఎం నాయకులు



అంతిమ యాత్రలో పాల్గొన్న నాయకులు

జైనవారిగూడెంలోనే అనేకమంది భూ పోరాటానికి ద్రోహం చేసినప్పటికీ మడివి రాజు మాత్రం నిజాయితీగా గిరిజన పక్షాన నిలబడి భూ స్వాములతో రాజీ పడకుండా పోరాటం నిర్వహించారని తెలిపారు. మడివి రాజు కుటుంబానికి సిపిఎం జిల్లా కమిటీ తరపున సంతాపం, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం, సిపిఎం సీనియర్ నాయకులు మంతెన సీతారాం, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మడివి రాజు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు. ఆయన చేసిన కృషిని గుర్తుచేశారు. సిపిఎం గ్రామ నాయకులు సోయం శ్రీనివాసు, జరపా అన్నపూర్ణ, గుడ్డ పవన్, తెల్లం వంశీ, మధుర ఉన్నారు.

కృష్ణ సేవలు ప్రశంసనీయం

నూజివీడు టౌన్ : నూజివీడు పట్టణ పరిధిలోని శ్రీరామకృష్ణ సేవాసమితిలో తిరివీధి లక్ష్మీ రామారావు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శక్తి టీం ఎఎస్ఐ ఫణిభూషణరావు పేదలకు కూరగాయలు, చెప్పులు, కళ్లజోళ్లు శుక్రవారం వితరణగా అందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ సేవా సమితి ఛైర్మన్, రిటైర్డ్ విఆర్ఒ పంద్రంగి సత్యనారాయణమూర్తి, బ్రహ్మచారి భాస్కరన్ స్వామీజీ మాట్లాడుతూ ఏవిధమైన ఆధారమూ లేని వయోవృద్ధులు, వికలాంగులు 40 మందికి నిత్యం అన్నదానం నిర్వహించటం జరుగుతుందన్నారు. సాయంత్రం వేళ మరో 40 మంది విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ చెప్పడంతో పాటు భోజనం అందించడం జరుగుతుందన్నారు. చిన్నారుల శక్తిసామర్థ్యాలు పెంపొందించేందుకు న్యూట్రిషన్ ఫుడ్ పాకెట్స్ అందించటం జరుగుతుందన్నారు. తిరివీధి లక్ష్మీరామారావు సేవా ట్రస్ట్ వ్యవస్థాపక ఛైర్మన్, యువ న్యాయవాది తిరివీధి కృష్ణ అనేక పర్యాయాలు కూరగాయలు వితరణగా అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం శక్తి టీం ఎఎస్ఐ ఫణి భూషణరావు దాతృత్వంలో కళ్లజోళ్లు, చెప్పులు, కూరగాయలు వితరణగా అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి నీలా వన వేంకటేశ్వర్లు(వెంకట్), కార్యవర్గ సభ్యులు గరికపూడి నాగమల్లేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

మినిమం టైం స్కేల్ జిఒపై హర్షం

నూజివీడు టౌన్ : నూజివీడు ఆర్‌జియుకెటిలో గత 15 సంవత్సరాలుగా అత్యంత నిబద్ధతతో పనిచేస్తున్న నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన మినిమం టైం స్కేల్ జీవోపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ న్యాయమైన నిర్ణయం తీసుకొని తమ ఉద్యోగ భద్రతను కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.